E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 26-3 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఈ పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



## కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల..

మరికొద్ది రోజుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థుల ప్రకటనలో బిజీగా మారాయి. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. వివరాలు 2లో



## టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

హైదరాబాద్: టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు పై సీఎం రేవంత్ రెడ్డి కి దుబాయ్ నుంచి బాధితుడు శరన్ చౌదరి ఫిర్యాదు చేశారు. రాధా కిషన్ రావు సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు తనను వేధింపులకు గురి చేశారంటూ బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. వివరాలు 2లో




## ఓం.. భీమ్.. బుష్! ఎపి బిజెపిలో అంతా అమితోత్సాహం

అమరావతి : కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టి.. మరో చరిత్ర సృష్టించాలని మోదీషా ద్వయం యత్నిస్తోంది. నవీన రాజకీయ పాచికలతో ప్రత్యర్థి శిబిరాలను నిర్వీర్యం చేస్తోంది. అలవికాని చోట అధికులమనరాదు అనే సూక్తిలో అర్థాన్నే మార్చే ప్రణాళికతో ఎన్నికలకు సర్వసన్నద్ధమవుతోంది. వివరాలు 2లో



## పసుపు సేనలో సిగపట్లు ఆ ఆరు సీట్లకు జగడాలు

(విజయవాడ ప్రతినిధి) తాము పోటీ చేస్తున్న 144 నియోజకవర్గాల్లో 138 చోట్ల అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబు ఓ ఆరు నియోజకవర్గాలను ఎందుకు వదిలేశారు? ఈ స్థానాలను పక్కన పెట్టటంలో ప్రత్యేక వ్యూహం ఉందా? లేక సమర్థులు లభించలేదా? ఆరు సీట్లపై టీడీపీ కసరత్తు ఏంటి? ఆ ఆరు ప్రాంతాల్లో స్లో సైక్లింగ్కు కారణమేంటి? వివరాలు 2లో



## కేసీఆర్ ప్రచార శంఖారావం : ఉగాది తర్వాత ముహూర్తం!

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీని పునరాలోచనలో పడేశాయి. గులాబీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కానీ, సంక్షేమ పథకాలు కానీ.. ప్రజలు ఎందుకు ఓన్ చేసుకోలేదన్న ఆలోచన అందరిలో వచ్చింది. అయితే.. పలు వేదికల మీద పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ ఆత్మవిమర్శలను ఆవిష్కరించారు. తాము ప్రజల్లోకి వెళ్లకపోవడం వల్లనే కొంత డ్యామేజీ జరిగిందన్నది గుర్తించామని స్పష్టం చేశారు. అయితే.. ఇక మీదట అలాంటి పొరపాట్లకు తావులేకుండా నిత్యం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. అందులో లోక్‌సభ ఎన్నికల వేళ గులాబీ దళపతి కేసీఆర్ పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. వివరాలు 2లో



## కేజ్రీవాల్ కు మరిన్ని చిక్కులు.. ఆప్ కు ఖలిస్థానీ గ్రూపులు రూ. 133 కోట్లు ఇచ్చాయన్న గురుపత్వంత్ సింగ్

2014-22 మధ్య ఖలిస్థానీ గ్రూపుల నుంచి ఆప్ కు నిధులు అందాయన్న గురుపత్వంత్ టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చారని వ్యాఖ్య2014లో న్యూయార్క్ లో ఖలిస్థానీ అనుకూలవాదులు, వివరాలు 2లో

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ · డిజిటల్ పత్రిక
మంగళవారం 26 మార్చి 2024

## ఓం.. భీమ్.. బుష్!

## ఎపి బిజెపిలో అంతా అమితోత్సాహం

అమరావతి : కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టి.. మరో చరిత్ర సృష్టించాలని మోదీషా ద్వయం యత్నిస్తోంది. నవీన రాజకీయ పాచికలతో ప్రత్యర్థి శిబిరాలను నిర్వీర్యం చేస్తోంది. అలవికాని చోట అధికులమనరాదు అనే సూక్తిలో అర్థాన్నే మార్చే ప్రణాళికతో ఎన్నికలకు సర్వసన్నద్ధమవుతోంది. ఇక.. ఏపీలో అంతంత మాత్రమే ఉన్న తమ ఉనికిని తారా స్థాయికి తీసుకువెళ్లే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోంది. ఈ తరుణంలో కమలదండులోని పాత కొత్తల జగడం కాస్తా ఏపీ బీజేపీకి చుక్కలు చూపిస్తోంది. టీడీపీ, జనసేన పొత్తుతో ఆరు లోక్‌సభ స్థానాల్లో పాగాకు రెడీ కాగా.. ఇప్పటికే నాలుగు స్థానాల్లో విజయం ఖాయమని కమల దండు చిందులేస్తోంది. అయితే.. మరో మూడు స్థానాల్లో అభ్యర్థులపై అసంతృప్తి ఉందని ఆ పార్టీ నేతలే స్పష్టం చేస్తున్నారు. మరీముఖ్యంగా రెండు చోట్ల గెలిచే అభ్యర్థులను పక్కన పెట్టి.. అసలు గెలుపునకే అవకాశం లేని సీట్లను సర్దుకున్నారనే చర్చ కూడా పీక్ లెవల్‌కి చేరింది. ఎన్నికల ముందే ఏపీ కమలదళంలో నెలకొన్న పరిస్థితిని పరిశీలిస్తే.. ఓం.. భీమ్.. బుష్.. అంతా అమితోత్సాహంలాగా కనిపిస్తోంది.

(ఆంధ్రప్రభ స్మార్ట్, విజయవాడ ప్రతినిధి ) ఏపీలో ఆరు ఎంపీ స్థానాల్లో పోటీకి తమ కమలదళాన్ని బీజేపీ సిద్ధం చేయగా%ొా% సామాజిక, ఆర్థికాంశాల్లో బీజేపీ వ్యూహంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2014 ఎన్నికల్లో టీడీపీతో ప్రత్యక్షంగా.. జనసేనతో పరోక్షంగా పొత్తు పెట్టుకున్న బీజేపీ నాలుగు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి.. రెండింటిని కైవశం చేసుకుంది. 2024 ఎన్నికల్లో ఇవే రెండు పార్టీల పొత్తుతో ఆరు స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అరకు (ఎస్టీ), తిరుపతి (ఎస్సీ), అనకాపల్లి (వెలమ), రాజమండ్రి (కమ్మ), నరసాపురం (క్షత్రియ), రాజంపేట (రెడ్డి) సామాజిక వర్గాలకు కేటాయించింది. తెలంగాణ ఎన్నికల్లో బీసీ కార్డును మోత మోగించిన బీజేపీ పెద్దలు.. ప్రతి ఎన్నికల సభలోనూ బీసీల పక్షమని గట్టిగా వక్కాణిస్తున్నారు. కానీ ఏపీ లోక్ సభ అభ్యర్థుల్లో కనీసం ఒక్క బీసీ అభ్యర్థిని కూడా తెరమీదకు తీసుకు రాకపోవటం విశేషం. ఈ విషయం సరే..

### కాషాయ పసుపు సేన స్థితి ఏమిటి?

ఏపీలో 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల సొంత బలాన్ని పరిశీలిస్తే అరకులో వైసీపీకి టీడీపీ, జనసేన గట్టిపోటీ ఇస్తే.. రాజమండ్రి, నరసాపురం సెగ్మెంట్లలో జనసేన బలంతోనే టీడీపీ ఓడిపోయింది. ఇక అనకాపల్లి లోక్ సభ స్థానంలో జనసేన ఓట్లు చీల్చటం వల్లనే టీడీపీ అభ్యర్థి ఓడిపోక తప్పలేదు. ఇక తిరుపతి, రాజంపేట నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయలేదు. ఈ మొత్తం ఆరు సీట్లల్లో నాలుగు సీట్లల్లో జనసేన ప్రభావం ఎక్కువగానే ఉంది. ఈ స్థితిలో అరకు, రాజమండ్రి, నరసాపురం, అనకాపల్లి స్థానాల్లో వైసీపీకి గట్టి దెబ్బ తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా. కాగా వైసీపీ కంచుకోటలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కూడా తన సొంత బలంతో వైసీపీని కంగుతినిపిస్తారని, రాజకీయ ప్రస్థానంలో పునర్జీవనం కోసం కిరణ్ కుమార్ రెడ్డి వర్గం తీవ్రంగా పని చేస్తుందని ఓ అంచనా.

### గెలుపు గుర్రాలకు కళ్లాలెన్నో..

బీజేపీ గెలుపు గుర్రాలుగా అంచనా వేస్తున్న అభ్యర్థులకు అడ్డంకులూ కనిపిస్తున్నాయి. ఒకటి పొత్తు జాడ్యం. రెండు అభ్యర్థుల బలహీనతలు. మూడు సామాజిక వర్గం ముభావం. రాజమండ్రి నుంచి పురందేశ్వరీ విజయం దాదాపు ఖాయంగానే అంచనా వేస్తున్నారు. ఇక్కడ కమ్మ సామాజిక వర్గం బలంగా ఉంది. అదే విధంగా జనసేన చేతిలోని సామాజిక వర్గమూ పవన్ కళ్యాణ్ కోసం కదం తొక్కుతోంది. ఐతే, గత రెండు ఎన్నికల్లో మాగంటి మురళీ మోహన్ కుటుంబానికి ఎదురు దెబ్బ తప్పలేదు. 2009లో ఉండవల్లి అరుణ్కుమార్ మీద స్వల్ప మెజారిటీతో మురళీ మోహన్ ఓడిపోయారు. ఈ స్థితిలో పురందేశ్వరీ విజయానికి తెలుగుదేశం, జనసేన కృషి తప్పని సరి. బీజేపీపై ఏమాత్రం వ్యతిరేకతతో క్రాస్ ఓటింగ్ జరిగినా పురందేశ్వరీకి నిరాశ తప్పదు. అనకాపల్లిలో సీఎం రమేష్కాన్ లోకల్ హీరో కావటం తొలి అవరోధంగా కనిపిస్తోంది. అరకులో మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు స్థానిక బలం పర్వాలేదు. దీనికి తోడు ప్రస్తుత ఎంపీ గొడ్డేటి మాధవికి వైసీపీ టిక్కెట్టు ఇవ్వలేదు. అంటే ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో వైసీపీకి కొత్తపల్లి గీత చుక్కలు చూపించటం ఖాయమని బీజేపీ వర్గాల అంచనా. ఇక తిరుపతి, రాజంపేటల్లో వైసీపీకి గట్టిపోటీ తప్పదు. ఈ రెండు స్థానాల్లో గెలిచే గుర్రాల అంచనాలోనే రాజకీయ పండితులు జుట్టు పీక్కుంటున్నారు.

### నరసాపురంలో నీరసం

నరసాపురం లోక్ సభ అభ్యర్థి అంగబలం, ఆర్థిక బలంపైనే ఆందోళన నెలకొంది. భూపతిరాజు శ్రీనివాస వర్మ నిజానికి బీజేపీ సొంత బిడ్డ. ఆర్ ఎస్ ఎస్ పునాదిలో వీహెచ్ పీ శిక్షణలో ఆరితేరిన కమలనాథుడే. కానీ నరసాపురం పరిస్థితి ఇందుకు బిన్నం . ఇక్కడ ఆర్థిక స్థితిమంతుడే పోటీకి అర్హుడని రాజకీయ విశ్లేషకుల అంచనా. 1999లో తెలుగుదేశం పొత్తుతో సినీ హీరో ఉప్పలపాటి వెంకట కృష్ణం రాజు బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఇక 2014లోనూ టీడీపీ పొత్తుతో గోకరాజు గంగరాజు గెలిచారు. నిజానికి 2024లో గోకరాజు గంగరాజు , కృష్ణం రాజు సతీమణి బీజేపీ అభ్యర్థిగా పోటీలో దిగే అవకాశం ఉందని అందరూ ఊహించారు. కానీ వైసీపీపై తిరుగుబాటు ప్రకటించిన రఘురామ కృష్ణం రాజుకే నరసాపురం సీటు ఖాయమని అంచనాలు తెరమీదకు వచ్చాయి.

### రఘురామకు మొండిచెయ్యి..

రఘురామకృష్ణం రాజుకు బీజేపీ మొండి చెయ్యి చూపింది. ఇందుకు ప్రధాన కారణం%ొా% ఆయన ఏ పార్టీలోనూ నికరంగా నిలబడరని, వైసీపీనే లెక్క చేయలేదని, కనీసం ఆ పార్టీకి రాజీనామా చేయకుండా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించటంతో బీజేపీ వెనకడుగు వేసింది. 2009 ఎన్నికల్లో కేవలం 11 వేల ఓట్లు సాధించిన భూపతిరాజు శ్రీనివాస వర్మనే తమ అభ్యర్థిగా ప్రకటించారు. పార్టీకి విశ్వాసపాత్రుడు కావటంతోనే ఈ అవకాశం ఆయనకు దక్కింది. ఇక బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత టీడీపీ, జనసేనదే కావటంతో%ొా% శ్రీనివాస వర్మ బరువు, బాధ్యతలు కూటమికే అప్పగించారు. ఇదిలా ఉంటే.. వైసీపీకి అనుకూల నిర్ణయంగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. రామకృష్ణంరాజుకు బీజేపీ టిక్కెట్టును దూరం చేయటంలో వైసీపీ కీలక పాత్ర పోషించిందని, ఒక సీనియర్ నాయకుడిని రంగంలోకి దించిందని ఇప్పటికే ప్రచారం ఊపందుకుంది.

## కరీంనగర్ లో బండి హెూలీ సంబురాలు




హెూలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కరీంనగర్ లో ఈరోజు హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హెూలీ శు భాకాంక్షలు తెలిపారు.

ఉదయం సతీమణితో కలిసి హెూలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హెూలీ సంబురాలు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల.. ఎవరు ఎక్కడి నుంచి అంటే..

మరికొద్ది రోజుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థుల ప్రకటనలో బిజీగా మారాయి. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి.

2024: కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల.. ఎవరు ఎక్కడి నుంచి అంటే..

మరికొద్ది రోజుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థుల ప్రకటనలో బిజీగా మారాయి. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. ఈ పరిణామాల మధ్య అభ్యర్థుల ప్రకటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్య నేతలు, సీనియర్ నేతలు, కొత్త నేతలు ఇలా అన్ని వర్గాలను బేస్ చేసుకుని క్యాండేట్స్ లిస్ట్ రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ ( %జశీఅస్త్రతీవం౦% ) పార్టీ అభ్యర్థులతో కూడిన ఆరో జాబితాను విడుదల చేసింది.

### మా నాయకుడిని జైలులో పెట్టారు.. మేము హెూలీ ఆడము.. అతిశి కీలక ప్రకటన

ఈ జాబితాలో రాజస్థాన్‌కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. కాగా నిన్న ( ఆదివారం )నే కాంగ్రెస్ అభ్యర్థుల ఐదో జాబితాను విడుదల చేసింది.

## కేసీఆర్ ప్రచార శంఖరావం : ఉగాది తర్వాత ముహూర్తం!

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీని పునరాలోచనలో పడేశాయి. గులాబీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కానీ, సంక్షేమ పథకాలు కానీ.. ప్రజలు ఎందుకు ఓన్ చేసుకోలేదన్న ఆలోచన అందరిలో వచ్చింది. అయితే.. పలు వేదికల మీద పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ ఆత్మవిమర్శలను ఆవిష్కరించారు. తాము ప్రజల్లోకి వెళ్లకపోవడం వల్లనే కొంత డ్యామేజీ జరిగిందన్నది గుర్తించామని స్పష్టం చేశారు. అయితే.. ఇక మీదట అలాంటి పొరపాట్లకు తావులేకుండా నిత్యం ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. అందులో లోక్‌సభ ఎన్నికల వేళ గులాబీ దళపతి కేసీఆర్ పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఎక్కువ స్థానాలు గెలవాలని ప్లాన్ చేస్తున్నారు. దీనికోసం ఉగాది తర్వాత ముహూర్తం ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఊరూర ప్రచారం.. కార్నర్ మీటింగ్‌లు పెడుతూనే.. ఎక్కడికక్కడ సెకండరీ కేడర్‌కు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాలని అధినేత ఆలోచిస్తున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు బీఆర్ఎస్ ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్రంలో అధికారం చేజారడంతో కేడర్‌లో స్థైర్యం దెబ్బతిన్న వేళ.. నేతలంతా ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. దీంతో గులాబీ బాస్.. తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ అప్రమత్తం అయ్యారు. బీఆర్ఎస్‌కు మూడో స్థానమేనని సర్వే ఫలితాలు చెబుతుండడంతో అధినేత స్వయంగా రంగంలోకి దిగుతున్నట్టు తెలుస్తోంది. శ్రేణులలో ధైర్యం నింపేందుకు, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి తమ సత్తా చాటేందుకు కేసీఆర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.

### రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు..

కాంగ్రెస్, బీజేపీల కంటే బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు సాధించాలనే టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తోంది. దాదాపు బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక పూర్తైన నేపథ్యంలో ఉగాది పండుగ తర్వాత కేసీఆర్ ప్రచారం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ బహిరంగ సమావేశాలకే ఇంపార్టెన్స్ ఇచ్చి.. వాటితో పాటు రోడ్ షోలు, కార్నర్ మీటింగులలో కూడా ఎక్కువగా పాల్గొనాలని కేసీఆర్ డిసైడ్ అయినట్టు సమాచారం అందుతోంది.

### సికింద్రాబాద్ బరిలో పజ్జన్న..

రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం ఉండేలా పార్టీ శ్రేణులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకు గానూ%ొా% 13 స్థానాలకు ఇంతకుముందే అభ్యర్థులను డిసైడ్ చేసిన కేసీఆర్.. మరో మూడు స్థానాలకు కూడా క్యాండిడేట్స్‌ని ప్రకటించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్. నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి క్యామ మల్లేష్ బరిలో దిగుతున్నారు. ఇక.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిని సోమవారం ప్రకటించి సామాజిక సమతూకం పాటించినట్టు తెలుస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ని హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో కేసీఆర్ పోటీకి దింపారు.

### అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం..

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం పాటించడంతో బహుజన ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నది. ప్రజాబలం ఉన్న నేతలను ఎంపికచేయడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకన్నా విజయావకాశాలు మెరుగ్గా సాధించే పరిస్థితి కల్పించారు. లిస్టు ప్రకటనతోనే ఒక విశ్వాసం నెలకొనడం గమనార్హం.

ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతర పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనను ప్రజలు తిరిగి గుర్తుకుచేసుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఇది సర్వత్రా వ్యాపిస్తున్నది.

### ప్రజలకు చేరువయ్యేందుకు కేసీఆర్ ప్లాన్..

ఈ నేపథ్యంలో ముందుకు వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు పార్టీ సన్నద్ధమైంది. అధినేత కేసీఆర్ దీవెనలతో ఎన్నికల కార్యక్షేత్రంలోకి ఎక్కడికక్కడ అభ్యర్థులు దూసుకుపోనున్నారు. కాగా, ఇప్పటికే ప్రకటించిన కొందరు అభ్యర్థులు వారి వారి లోక్‌సభ నియోజక వర్గాల్లో పర్యటిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రజల్లోంచి అనూహ్యమద్దతు లభిస్తుండడం గమనార్హం. కాగా ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు అధినేత కేసీఆర్ త్వరలోనే రంగంలోకి దిగనున్నట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్త పర్యటనలతో అటు పార్టీ శ్రేణుల్లో ఇటు ప్రజల్లో పునరుత్తేజాన్ని నింపి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రజా మద్దతు కూడగట్టనున్నారు.

## టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

హైదరాబాద్: టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు పై సీఎం రేవంత్ రెడ్డి కి దుబాయ్ నుంచి బాధితుడు శరన్ చౌదరి ఫిర్యాదు చేశారు. రాధా కిషన్ రావు సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు తనను వేధింపులకు గురి చేశారంటూ బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. 2023 ఆగస్టు 21వ తేదీన ఆఫీస్‌కి వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో సివిల్ డ్రెస్సులు కొంతమంది పోలీసులు తనని కిడ్నాప్ చేశారని శరన్ చౌదరి తెలిపారు. సివిల్ డ్రెస్ లో వచ్చి ప్రైవేట్ కార్లు తనని సీసీఎస్‌కు తీసుకెళ్లి వేధింపులకు గురి చేశారని బాధితుడు చెప్పాడు.

### ఛానల్ ఫాలో అవ్వండి

చాలామంది నుంచి డిపాజిట్లు తీసుకున్నానని తనపై కేసు నమోదు చేశారని అన్నారు. తన ఫోర్జరీ సంతకంతో నకిలీ ఒప్పందం సృష్టించి విజయ్ అనే వ్యక్తికి తన ఫ్లాట్‌ను రాయించారని ఫిర్యాదు లో తెలిపారు. విజయ్ అనే వ్యక్తి మాజీ మంత్రి దయాకర్ రావుకు దగ్గర బంధువు అని చెప్పారు. రాధా కిషన్ రావు ఆదేశాలతో సీసీఎస్‌లో తనను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు.

బూట్ కాలుతో తన్నుతూ, చెప్పుతో కొట్టారని వాపోయారు. బలవంతంగా రెండు రోజులపాటు కస్టడీలో పెట్టుకొని అక్రమంగా బంధించారని చెప్పారు. టాస్క్ ఫోర్సు, సీసీఎస్ పోలీసుల వేధింపులు తట్టుకోలేక విజయ్‌కి ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించడానికి అంగీకరించానని వివరించారు. తాను పోలీస్ కస్టడీలో ఉన్న సమయంలో డబ్బులు ఇవ్వాలని తన కుటుంబంపై తీవ్ర ఒత్తిడితో గురి చేశారని చెప్పారు. తన స్నేహితుడి నుంచి రూ. 50 లక్షలు బదిలీ చేయించుకున్నారన్నారు.

న్యాయం కోసం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తే తమ ఇంటి పైకి పోలీసులు పంపి బెదిరింపులకు దిగారని ఆందోళన వ్యక్తం చేశారు. తన రిట్ పిటిషన్ ఉపసంహరించుకొనేంత వరకు ఉమామహేశ్వరరావు , రాధా కిషన్ రావు ఒత్తిడి చేశారని అన్నారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు శరన్ చౌదరి వేడుకున్నారు.

## పసుపు సేనలో సిగపట్లు : ఆ ఆరు సీట్లకు జగడాలు

(విజయవాడ ప్రతినిధి) తాము పోటీ చేస్తున్న 144 నియోజకవర్గాల్లో 138 చోట్ల అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబు ఓ ఆరు నియోజకవర్గాలను ఎందుకు వదిలేశారు? ఈ స్థానాలను పక్కన పెట్టటంలో ప్రత్యేక వ్యూహం ఉందా? లేక సమర్థులు లభించలేదా? ఆరు సీట్లపై టీడీపీ కసరత్తు ఏంటి? ఆ ఆరు ప్రాంతాల్లో స్లో సైక్లింగ్కు కారణమేంటీ?

### మార్పుతోనే అసలు రగడ

టీడీపీ పెండింగ్ పెట్టిన ఆరు స్థానాల్లో దాదాపు నాలుగు చోట్ల సీనియర్ నేతలు టికెట్లు ఆశిస్తుంటే.., అక్కడ ప్రత్యర్థులు బలంగా ఉండటంతో టీడీపీ అధిష్ఠానం ఆచితూచి వ్యవహరిస్తోంది . ఉత్తరాంధ్రలోని చీపురుపల్లి, భీమిలి.. రాయలసీమలోని అనంతపురం అర్బన్, గుంతకల్లు, ఆలూరు, రాజంపేట స్థానాలను పెండింగ్ లో పెట్టింది. ఈ ఆరు స్థానాల నుంచి టీడీపీ సీనియర్ నేతలు కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, గుమ్మనూరు జయరాం, ప్రభాకర్ చౌదరి తదితర సీనియర్లు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ సీనియర్లుగా చెప్పే తమ సొంత నియోజకవర్గాలోనే పోటీ చేస్తామని, ఇతర స్థానాలకు వెళ్లే ప్రసక్తి లేదని భీష్మించటంతో అసలు సమస్య ఎదురైంది. టికెట్ల ఖరారు పెండింగ్ పడింది.

### చీపురుపల్లిలో గంటా.. : కళా

చీపురుపల్లి నుంచి ఇద్దరిలో ఒకరు పోటీ చేయాలని కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావులకు చంద్రబాబు ఖరాఖండీగా చెబుతుండటంతో ఆ ఇద్దరూ డైలమాలో పడిపోతున్నారు. వాస్తవానికి ఈ ఇద్దరికీ చీపురుపల్లితో పెద్దగా సంబంధాలు లేవు. ఓ విధంగా కళా వెంకట్రావు సోదరుడి భార్య మృణాళిని ఆమె కుమారుడు నాగార్జున గత పదేళ్లుగా చీపురుపల్లి కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నారు. ఆ ఇద్దరి వల్ల టీడీపీకి చీపురుపల్లిలో డ్యామేజ్ జరిగిందని పార్టీ హైకమాండ్ కు రిపోర్టు రావడం ఆ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర రాజకీయాలను శాసిస్తున్న బొత్స ప్రాతినిధ్యం వహించటంతో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా.రు. గంటా లేదా కళా ఇద్దరిలో ఎవరో ఒకరు చీపురుపల్లిలో పోటీకి సమ్మతిస్తే భీమిలిపైనా సస్పెన్స్ తొలగిపోయే ఛాన్స్ ఉంది. కళా సొంత నియోకవర్గం రాజాం ఎస్సీ రిజర్వు కావడంతో ఆయన మూడు ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి పోటీ చేశారు. ఇప్పుడు ఆ స్థానాన్ని పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించడంతో.. కళాకు ప్రత్యామ్నాయంగా చీపురుపల్లి చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇలా చీపురుపల్లిపై సస్పెన్స్ వీడితేనే కళా, గంటా పోటీపైన సస్పెన్స్ వీడే అవకాశం ఉంది.

### గుమ్మనూరు గుంభనం

మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం పరిస్థితి గుంభనంగా మారింది. తన సిట్టింగ్ స్థానం ఆలూరు టికెట్ ను నిరాకరించారనే కారణంతో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.ఆలూరులో



మహిళా నేత, కోట్ల సుజాతమ్మ అభ్యర్థనతో జయరాంకు పక్క జిల్లాలోని గుంతకల్లు సీటు ఇస్తామని హామీ ఇచ్చారుజయరాం కూడా ఇందుకు సిద్ధమే అన్నారు. కానీ, మూడో జాబితా విడుదల చేసినా.. అందులో జయరాం పేరు లేదు. దాంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### ఆ మూడింట ఊగిసలాట..

ఇక మిగిలిన నియోజకవర్గాల్లో అనంతపురం అర్బన్, దర్శి, రాజంపేట స్థానాలపై మిత్రపక్షాలతో ఊగిసలాట కొనసాగుతోంది. దర్శి స్థానాన్ని మాజీ మంత్రి సిద్ధా రాఘవరావు కుటుంబం టీడీపీ టికెట్ కోసం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం వైసీపీలో ఉన్న సిద్ధా.. దర్శి టికెట్ ఇస్తే టీడీపీలోకి వచ్చేస్తామని సంకేతాలు పంపుతున్నట్లు చెబుతున్నారు.

### అనంతపురం కోసం జనసేన పట్టు..

ఇక అనంతపురం అర్బన్ నుంచి సీనియర్ నేత ప్రభాకర్ చౌదరి పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు. . ఇక రాజంపేటలోనూ సమర్థుల కోసం అన్వేషణలో భాగంగా పెండింగ్ లో పెట్టినట్లు చెబుతున్నారు. మొత్తానికి ఈ ఆరు సీట్లకు అభ్యర్థుల ఎంపిక అధినేతకు సవాల్ గా మారే పరిస్థితి కనిపిస్తోంది. ఆరు నియోజకవర్గాల్లో నలుగురు సీనియర్ల రాజకీయ భవిష్యత్తు ముడిపడి ఉండటంతో టీడీపీ అధినేత నిర్ణయం ఎలా ఉంటుంది అనేది ఉత్కంఠకు గురి చేస్తోంది.

## కేజ్రీవాల్ కు మరిన్ని చిక్కులు.. ఆప్ కు ఖలిస్థానీ గ్రూపులు రూ. 133 కోట్లు ఇచ్చాయన్న గురుపత్వంత్ సింగ్

2014–22 మధ్య ఖలిస్థానీ గ్రూపుల నుంచి ఆప్ కు నిధులు అందాయన్న గురుపత్వంత్

టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చారని వ్యాఖ్య

2014లో న్యూయార్క్ లో ఖలిస్థానీ అనుకూలవాదులు, కేజ్రీవాల్ భేటీ అయ్యారని వెల్లడి

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ కస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను కొత్త సమస్యలు చుట్టుముడుతున్నాయి. కేజ్రీవాల్ పై పంజాబ్ వేర్పాటువాద నేత గురుపత్వంత్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. ఖలిస్థానీ గ్రూపుల నుంచి 2014 - 2022 మధ్యకాలంలో ఆమ్ ఆద్మీ పార్టీ రూ. 133.54 కోట్ల నిధులను స్వీకరించిందని ఆయన తెలిపారు. తమకు ఆర్థికసాయం చేస్తే జైల్లో ఉన్న టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ ఆఫర్ ఇచ్చారని చెప్పారు. 1993లో జరిగిన ఢిల్లీ బాంబు పేలుళ్లలో దేవీందర్ పాల్ ఉన్నారు. ఈ పేలుళ్లలో తొమ్మిది మంది చనిపోగా... మరో 31 మంది గాయపడ్డారు.

గరుపత్వంత్ సింగ్ కు అమెరికా, కెనడాలకు చెందిన ద్వంద్వ పౌరసత్వం ఉంది. ఖలిస్థానీ ఉద్యమ నేతగా ఆయన కీలక పాత్రను పోషిస్తున్నారు. 2014లో న్యూయార్క్ లోని రిచ్ మండ్ హిల్ లో కేజ్రీవాల్, ఖలిస్థానీ అనుకూలవాదుల మీటింగ్ జరిగిందని గురుపత్వంత్ తెలిపారు. ఆర్థికసాయం చేస్తే... దీనికి బదులుగా దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ ప్రామిస్ చేశారని చెప్పారు. కేజ్రీవాల్ పై గురుపత్వంత్ ఆరోపణలు చేయడం ఇదే తొలిసారి కాదు. జనవరిలో ఆయన మాట్లాడుతూ... అమెరికా, కెనడాలో ఉన్న ఖలిస్థానీ మద్దతుదారుల నుంచి కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ 6 మిలియన్ డాలర్ల విరాళాలను అందుకున్నారని ఆరోపించారు.

# వడ్వట్ కలర్ఫుల్ వేడుకకు సర్వసిద్ధం







జిల్లా నారాయణపేట

మండలం మాగనూరు 25/03/2024:-ప్రజా గొంతుక

వడ్వట్ చిన్న పెద్దల సందడి అంతా ఇంతా కాదు హెూలీ రంగుల కెళ్ళి మనసు నిండా ఆనందాన్ని నింపే సంబరం చిన్న పెద్ద అని తేడా లేకుండా స్నేహబవంతో రంగులు చల్లుకుని కలర్ఫుల్ వేడుక హెూలీ మనుషులంతా ఒక్కటే అనడానికి సందేశం ఇచ్చే పండుగ హెూలీ రంగులను ప్రేమగా ఒకరికి ఒకరు ముఖాలకు పూలుకుంటూ వీధుల్లో చేసే సందడి అంతా ఇంతా కాదు రసాయన రంగులు వద్దని సహజ రంగులే ఆరోగ్యానికి మేలని విధులు సూచిస్తున్నారు హెూలీ సంబరాలను జరుపుకునేందుకు హెూలీ పౌర్ణమిని పురస్కరించుకొని కాముడీని దహనం చేసుకుని రంగులు చల్లుకునేందుకు ఏర్పాటు చేస్తూ ఉన్నారు హెూలీ చమ్మకెళ్ళి అంటూ ఆ పాటలు పాడుకుంటూ చిన్న పెద్ద అన్ని తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న నారు సోమవారం హెూలీ వేడుకలు జరుపుకున్నారు ఆదివారం కాముడీ నీ దహనం చేశారు తెలంగాణ ప్రభుత్వం సెలవు సోమవారం కావడంతో హెూలీ సంబరాలు జరుగనున్నాయి ఒకచోట అందరూ చేరి రంగులు పూసుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు ఒకరోజు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు సిద్ధమయ్యారు.

..హెూలీ పురాణం..

హెూలీ పుట్టుక నువ్వు తెలిపే పురాణం కథనాలు ఎన్నో ప్రచారంలో ఉన్నాయి హెూలీక అనే రాక్షసి తను నివసించే పరిసర ప్రాంతాల్లో ఉండే పిల్లలను ఎత్తుకు వెళ్లి తినేస్తూ ఉంటుంది దీంతో ఆ ప్రాంతవాసులు హెూలీ కాను కాల్చి చంపుతారు ఆనాటి నుంచి హెూలీ పేరు మీద హెూలీని జరుపుకోవాలని ఆనవాయితీ.

..కామ దహనం..

హెూలీకి ముందు రోజు అర్ధరాత్రి కామ దహనం అనాదిగా వస్తున్న ఆచారం శరీరంలో రోగాలని ముటు మాయమైన అందరిని ఆయురారోగ్యాలతో చేకూరాలని ఆశిస్తూ ఇంట్లోని పాత వస్తువులు కలవాలని పేడతో చేసి పిడకలను కుండల్లా వద్దకు చేర్చి కామ దహనం చేస్తూ బూడిదను దిష్టి తగలకుండా బొట్టుగా పెట్టుకుంటారు.

..మోతుక పూల రంగు..

ప్రాచీన కాలంలో రంగుల కోసం మోతుక పూలు వాడేవారు ఇవి చర్మానికి ఎంతో శోభ తెచ్చేవి మోతుక పూలతో రంగులు తయారు చేసుకుని హెూలీ పండుగను జరుపుకునేవారు మోతుక పూలు ఈ కాలంలో వచ్చే రోగాలకు దివ్యమైన ఔషధం.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

నేతాజీ యువజన సంఘం అధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు.

మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో నేతాజీ యువజన అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అధ్వర్యంలో హెూలీ పండుగ సందర్భంగా హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం ఫౌండర్ పబ్బు రాజు గౌడ్ మాజీ అధ్యక్షుడు ఈడుదుల ఐలయ్య యాదవ్, బుర్ర ముత్యాల గౌడ్ , పబ్బు శ్రీనివాస్ గౌడ్ మరియు సంఘం సభ్యులు ఈడుదుల ఇంద్రసేన యాదవ్ , మల్కాజిగిరి గిరి,మీసాల దాసు , రాచర్ల ఈశ్వర్ ,ముదిగొండ మహేశ్,కంచర్ల మధుసూదన్, దౌడి రాజు,గుండ్లఅశోక్, దేపరాజు, బుర్ర శివకుమార్ ,బుర్ర విజయ్ ,చందుపట్ల సాయి నేత, గుండ్ల లింగుస్వామి, బుర్ర శ్రీకాంత్, పెంబళ్ళ శ్రీకాంత్, పక్కిరు వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో కలిసి హెూలీ పండుగ జరుపుకున్న యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్:

హెూలీ పండుగ శుభసందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ లో గల యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ నివాసం వద్ద పిల్లలతో కలిసి హెూలీ ఆడి రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే హెూలీ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. రసాయనికి రంగులు వాడకుండా, సహజమైన రంగులతోనే హెూలీ పండుగను జరుపుకోవాలని కోరుతూ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని ఆనందచాల మధ్య పండుగను జరుపుకున్నారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు దుర్మరణం

నందుపల్లి గ్రామంలో ఘటన

ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//మార్చి25

(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని నందుపల్లి గ్రామంలో హెూలీ పండుగ అనంతరం సంగం జగన్ 29 సం, కొమ్ము సురేందర్ 30 సం,, వీరిద్దరూ హెూలీ పండుగ అనంతరం స్నేహితులతో ఈతకు వెళ్లడం జరిగింది చెరువులో ఈత కొడుతున్న సందర్భంలో ఒకరిని ఒకరు పట్టుకొని నీటిలో మునిగిపోయి మరణించడం జరిగింది అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగింది మహేశ్వరం పోలీస్ వాళ్లు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగింది కేసు దర్యాప్తు కొనసాగుతుంది

## పెద్దపులి నాగారం గ్రామంలో హెూలీ సంబరాలు





ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్25 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో హెూలీ పండుగని అంగరంగ వైభవంగా పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు యువకులు కలర్స్ తో కన్నుల పండుగ గా జరుపుకున్నారు సోమవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో చిన్నారులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అందరూ పాల్గొని హెూలీ పండుగను ఎలాంటి సమస్యలు లేకుండా సామరస్యంగా హెూలీ పండుగను గ్రామ పెద్దలు అందరూ పాల్గొని ఒకరికి ఒకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# హిందూ సంస్కృతిలో ప్రత్యేకమైన పండుగ హెూలీ

ఈ హెూలీ పండుగ అందరి జీవితాలలో వెలుగును నింపాలి

"నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం

షాద్ నగర్ పట్టణంలో ఘనంగా హెూళి సంబరాలు

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:**

హెూళి పార్వదినాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో వివిధ కాలనీ లలో నిర్వహించిన హెూళి సంబరాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాతపల్లి కృష్ణా రెడ్డి, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, మల్చలం మురళి, ప్యాట అశోక్, హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... హెూళి పండుగ మాసంలో ప్రకృతిలో మార్పులు వస్తాయని, చిన్న పెద్ద తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగని, హిందూ సంస్కృతిలో ఉనికి ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు.ఈ హెూళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అన్నారు.ఇందులో భాగంగా టౌన్ లోని బిజెపి



నాయకులు కార్యకర్తలు శ్రీ వర్ధన్ రెడ్డి మరియు అందే బాబయ్యల ఇంటికి వచ్చి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందెల సందీప్ యాదవ్, పసులోటి శ్రవణ్, సుబ్రహ్మణ్యం, సాయి గౌడ్, శ్రీనాథ్, గూడాల రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి మహనీయుల చరిత్రను కళ్లకు కట్టినట్టు చూపించారు

ప్రతి ఒక్కరూ చరిత్రను తెలుసుకోవాలి.

షాద్ నగర్ రామక్రిష్ణ థియేటర్లో రజాకార్ ప్రదర్శనలో శ్రీవాణి సంస్థ

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాటం గురించి, మన చరిత్ర గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.రజాకార్ సినిమాను షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని రామకృష్ణ థియేటర్లో శ్రీవాణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో షో ఏర్పాటు చేశారు. ఈ సినిమా వీక్షించడానికి శ్రీవాణి సంస్థ సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించి ప్రాణాలర్పించిన అమరుల త్యాగం ఫలితమే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని,ఆనాడు తెలంగాణ ప్రాంతంలో రజాకార్ల పాలనలో తీవ్ర హింసకు గురైన తెలంగాణ ప్రజల చరిత్రను ప్రపంచానికి పరిచయం చేసేందుకు చేసిన ప్రయత్నమే ఈ సినిమా ముఖ్య ఉద్దేశం..ఈ సినిమాను మన సినిమాగా భావించి,ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సినిమాను కొన్ని వర్గాలకు చెందినదిగా, ఒక మతానికి సంబంధించినదిగా చేయలేదని,తెలంగాణలో ఆనాడు జరిగిన వాస్తవ పరిస్థితులను మాత్రమే సినిమాగా




తీశారన్నారు.ఆనాడు అణిచివేతకు ఎలా గురయ్యారో కళ్లకు కట్టినట్టు అద్భుతంగా చూపించారని చిత్ర యూనిట్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమాజంలో మార్పు చైతన్యం కోసం ఇలాంటి సన్నివేశాలు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహనీయుల చరిత్రను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం నేటి సమాజం కోసం,యువత,కృషి చేయాల్సిన అవసరం,బాధ్యత ఎంతైనా ఉన్నది.

## వలిగొండలో హెూలీ సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చ్ 25 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో సోమవారం హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు పార్టీలకు అతీతంగా సోదరాభావంతో రంగుల తో సంతోషంగా జరుపుకోవదముఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాలకూర్ల వెంకటేశం కూర శ్రీనివాస్ కాసుల వెంకటేశం కొండూరు బాలరాజ్ స్వామి రాజ్ గంగాధర్ దయాకర్ కొండూరు భాస్కర్ బెల్దే.శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపాలి

**రొడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ అర్.అజయ్ కుమార్**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని రొడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్ పర్సన్ అర్.అజయ్ కుమార్ ఆకాంక్షించారు. హెూలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో హెూలీ సంబరాల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## లింగం ధన గ్రామం లో స్నేహపూరితంగా హెూలీ సంబరాలు



ప్రజా గొంతుక :తెలంగాణ బ్యూరో

రంగా రెడ్డి జిల్లా, కేశంపేట మండల కేంద్రంలో ఆయా గ్రామాలలోలింగం ధన లో హెూలీ పండగనీ అంగరంగ వైభవంగా పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు, యువకులు కలర్స్ తో కన్నుల పండుగ జరుపుకున్నారు. సోమవారం రోజున హెూలీ సమరంలో భాగంగా లింగం ధన హెూలీ వేడుకల్లో పింగల్ విండో డైరెక్టర్ రాజమోని.మధుసూదన్ గౌడ్ ఆయా పార్టీల నాయకులు తో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత సైకిల్ మోటార్లపై ర్యాలీ చేపట్టి డీజే సౌండ్ తో ఆటపాటల మధ్య ఒకరికొకరు కలుసుకొని రంగులు పూస్తున్నారు. గ్రామ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణం లో స్నేహపూర్వకమైన బంధాలతో ఘనంగా హెూలీ ని మండల, గ్రామ నాయకులు .గ్రామ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్నేహపూర్తంగా హెూలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా పింగల్విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ యువకులతో హెూలీ సంబరాలలో కలిసి పాల్గొని యువకులను గ్రామ ప్రజలను ఉత్సాహపరిచారు.


## ఎం ఈ పి ఏ టీజీ మెపా తెలంగాణ రాష్ట్ర

# ఉపాధ్యక్షులుగా ఏదుల విజయ్ కుమార్ ముదిరాజ్ నియామకం

-శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు -సబ్బండ వర్గాలు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ఎం ఈ పి ఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వికారాబాద్ జిల్లా, దోమ మండలం, కిష్టపూర్ గ్రామానికి చెందిన ఏదుల విజయ్ కుమార్ ముదిరాజ్ ఎం ఈ పి ఏ మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ కి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియామకం చేసి ఆ నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్,గౌరవ అధ్యక్షులు డాక్టర్.బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ లు. విజయ్ కుమార్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా లోని మోయినాబాద్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ ముదిరాజ్ కు ముదిరాజ్ పెద్దలు,ఆయన అభిమానులు అందరూ కులాలకు, సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా విజయ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముఖ్యంగా మహిళ సాధికారత కోసం ముందుకు వెళతానని అలాగే ముదిరాజ్ ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని,అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తాను అని అన్నారు.నాకు ఈ పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



# హోలీ రంగోలి పిల్లలు పెద్దలు రంగుల మయం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ మండల కేంద్రంలోని భారీ ఎత్తున యువకులు పిల్లలు పెద్దలు హోలీ సంబరాల్లో మునిగి తేలిన నెక్కొండ, మండలంలో అన్ని గ్రామాలలో ప్రశాంతంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హోలీ సంబరాలు జరుపుకున్నారు నెక్కొండలో అన్ని పార్టీల రాజకీయ నేతలు కలిసి హోలీ సంబరంలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సొసైటీ చైర్మన్ మారం రాము, బిజెపి నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, వ్యాపారులు హోలీ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, తరతరాల నుండి వస్తున్న అనవాయితీ హోలీ , పిల్లలు యువకులు, పెద్దలు మహిళలు యువతీ యువకులు కులమత భేదాభిప్రాయాలు లేకుండా హోలీ పండుగ ప్రతి ఒక్కరూ పాల్గొని ఒకరికొకరు హోలీ రంగులు చల్లుకుంటూ ఆప్యాయంగా పలకరించుకునే ఈ పండగ హోలీ, ఎస్పీలు కలెక్టర్లు సీఎంలు పీఎం లు కూడా ఈ సంబరాల్లో పాల్గొని వారి సహచర బృందంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరి పైన ఒకరు రంగులు వెదజల్లుతూ పూసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకునే పండగ ,పల్లె గ్రామాల నుండి పట్టణాల వరకు పిల్లలు పెద్దలు జాజిరి ఆట మొదలుకొని ఇంటింటికి తిరిగి ధాన్యాన్ని డబ్బులను వసూలు చేసి ఎవరి స్తోమత తగ్గట్టు వారు వారికి ఇస్తూ ఈ పండగను ప్రోత్సహిస్తున్న పరిస్థితి , గత మూడు నాలుగు సంవత్సరాల నుండి క్రమంగా తగ్గుతుంది , పండగ జరగాలి నిండుగా జరగాలి తారతమ్యాలు లేకుండా హోలీ పండుగను ప్రతి ఒక్కరూ ఆదరించాలి ప్రతి ఒక్కరూ



హోలీ రంగులలో పాల్గొనాలి హోలీ పండుగ గొప్పతనాన్ని చాటాలని, హోలీ సంబరాల్లో పాల్గొన్న వారు కోరుకుంటున్నారు , దేశవ్యాప్తంగా రంగుల మయంలో మునిగి తేలిన పరిస్థితి మళ్లోచ్చే ఏడాది ప్రతి ఒక్కరం ఈ పండుగను నిండుగా జరుపుకుందాం కలిసిమెలిసి ఆడుకుందాం

## హోలీ వేడుకల్లో తాజా మాజీ.సర్పంచ్ దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 25 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో. సోమవారం హోలీ సంబరాలు వేడుకలో తాజా మాజీ సర్పంచ్ దంపతులు బోళ్ల లలిత శ్రీనివాస్ రంగురంగుల రంగులతో వారి వారి బంధువులతో హోలీ సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ సోదరుడు అద్దంకి ఆనంద్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఖమ్మంలో జరిగింది. అట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు మండల సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు తదితరులు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మీనవోలు వాస్తవ్యులు స్వాతంత్ర సమరయోధులు కీర్తిశేషులు కుడుముల అనంతరామిరెడ్డి సతీమణి కుడుముల వెంకట నరసమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కుడుముల మధుసూదన్ రెడ్డి కోడలు తిరుపతమ్మ మరియు మనుమడు అనిల్ మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పురావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.కుడుముల వెంకట నరసమ్మ మీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.కుడుముల మధుసూదన్ రెడ్డి తిరుపతమ్మ అనిల్ మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న సి పీ యం జిల్లా కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా



నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో సోమవారం హోలీ సంబరాలు వేడుకలో సి పి యం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మరియు మిత్రులు,కేతపల్లి కాశి, కేతపల్లి మురళి ,షేక్ షాకిర్, యడవల్లి సంతోష్ ,చనగళ్ళ రవి,ఆటోగిరి, పెరిక నాగరాజు ,రంగురంగుల రంగులతో హోలీ, సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## నాగరాజుకు సమిష్టి సేవా పౌండేషన్ సహాయం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన బొదాసునాగరాజు వారి కుటుంబంతో బైక్ పై తమ స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదవశాత్తూ బైక్ యాక్సిడెంట్స్ అవడంతో కుటుంబ సభ్యులందరు గాయాల పాలయ్యారు. నాగరాజు కాలు విరగడంతో ఎటువెళ్ళలేని పరిస్తితిలో కుటుంబ పోషణ కష్టంగా మారిందని.డాక్టర్ రాజు సమిష్టి సేవా పౌండేషన్ వారికి నాగరాజు పరిస్తితి వివరించడంతో వారు వెంటనే నాగరాజుకు మేము అండగా ఉంటామని కనీసం వారి కడుపు నింపుకోవడానికి ఎంతైనా సహాయం చేస్తామని అన్నారు.ముందుగా 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ కొర్పురి సైదులు ,ఎంపిటిసి మందుల శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ యమున యాదగిరి,మాజీ వార్డ్ సభ్యులు పల్లె మధు, డాక్టర్ రాజు మరియు సమిష్టి సేవా పౌండేషన్ టీం పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండల జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు, పట్టణంలో గల రాజకీయ, అధికారులతో హోలీ అడినారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం ప్రెస్ క్లబ్ హోలీ వేడుకలలో పాల్గొని

రంగుల హరివిల్లు ప్రసరిఇల్లే జ్యోతిని వెలిగించారు

అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసవి రవి మాట్లాడుతూ హోలీ పండుగను సాంప్రదయబద్ధమైన పర్యావరణాన్ని రక్షించే రంగులతో జరుపుకోవడం

సంతృప్తినిచ్చిందని ప్రతి ఒక్కరు ఇలాంటి వేడుకలను రంగులతోనే జరుపుకోవాలని అందరూ స్నేహ వాతావరణంతో కలిసి మెలిసి ఈ పండగ గొప్ప ఉల్లాసాన్ని కలిగించిందని అన్నారుఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడ కుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, నిజానిర్ధారణ కమిటీ సభ్యులు వేణు, నాగమల్లశ్రీకర్, సింగిడి శంకరయ్య, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్ నాగిరెడ్డి రఘుపతి, సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్,సింగని శ్యామ్ సుందర్, ఏనుగంటి రవి, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గంట్యాల ప్రవీణ్, మాణిక్య గంగాధర్, ఎనుగంటి రాజు , దుగ్యాల రమాపతి రావు, కిరణ్ రావు, తుంపేట రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ఊరూరా ఘనంగా హోలీ వేడుకలు



## – రంగుల్లో మునిగి తేలిన చిన్నారులు, పెద్దలు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల వ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య సోమవారం ఆయా గ్రామాల ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు. దోమ మండలంలోని బొంపల్లి, దోమ, ఉదన్ రావు పల్లి, దాదాపూర్, శివారెడ్డిపల్లి, దొంగఎంఖ్యపల్లి, గూడూరు, బాస్ పల్లి, మైలారం, మోత్కూర్, కిష్టాపూర్ గ్రామలతో పాటు ఆయా గ్రామాలలో ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, చిన్నారులు, పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.....

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని ఏకాశీల పర్వతం పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామివారిని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకుని స్వామివారికి బంగారు కళ్ళు మరియు అమ్మవారికి వెండి కిరీటంతో మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,పరిగి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జిల్లా నాయకులు గణపురం బచ్చి రెడ్డి,ఎంపీటీసీ ఆనందం,సాల్విడ్ విట్టల్ నాయక్,పరిగి సోషల్ మీడియా కోఆర్డినేటర్ భాస్కర్,సోమలింగం,ఆలయ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామన హెూలీ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలనీ వివిద గ్రామలలో మరియు చౌటుప్పల్ పట్టణం ప్రజలు హెూలీ పండుగను యువకులు, మహిళలు, చాల ఉత్సాహంగా హెూలీ పండుగను జరుపుకున్నారు.రంగుల పండుగ హెూలీ సంస్కృతి సంప్రదాయలకు ఐకమత్యానికి చిన్న,పెద్ద ఊరు వాడ అందరు కలసికట్టుగా జరుపుకునే పండుగ హెూలీ. మనుషుల మధ్య స్నేహం మరియు ఐకమత్యానికి ఈ రంగుల పండుగ ఎంతో అత్యంత ఉత్సాహంగా ప్రజలు జరుపుకున్నారు.

## భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



ప్రజా గొంతుక మార్చి 25 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అద్యక్షులు అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ.ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో,మోదీ గారి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై,హిందూ ధర్మ పరిరక్షణ కోసం పని చేసే వ్యక్తిగా అగ్ర నాయకత్వం గుర్తించి రాజకీయాల ద్వారానే ప్రజాసేవ సాధ్యమనే ఆలోచనతో వున్న వ్యక్తి వినోద్ రావు అని. మారుమూల గ్రామం అయినటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ములకలపల్లి మండలం,తిమ్మంపేట గ్రామ నివాసి ఐన తాండ్ర వినోద్ రావు ని గుర్తించి ఖమ్మం పార్లమెంట్ టికెట్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వానికి ములకలపల్లి మండల కమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తూ,వినోద్ రావు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో పెండ్యాల వెంకట అప్పారావు,గొడ్ల.రాజయ్య,తోట వెంకటేశ్వరరావు,పాలకుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ చిన్న పెద్ద చిందేసి హెూలీ ఆడంగా

ఆనంద కేళి లో హెూలీ పండుగ

కామేపల్లి/ప్రజా గొంతుక న్యూస్:



మండల పరిధిలోని పలు గ్రామాల్లో అత్యంత ఉత్సాహంగా హెూలీ పండుగను ప్రజలు జరుపుకున్నారు సంస్కృతి సాంప్రదాయాలకు ఐకమత్యానికి మారుపేరైన రంగుల పండుగ హెూలీ మనుషులలోని మాలిన్యాలను తొలగించి చిన్న పెద్ద ఊరు వాడ అందరూ కలిసి కట్టుగా జరుపుకునే పండుగ హెూలీ మనుషుల మధ్య సత్సంబంధాలు ప్రోత్సహించే ఐకమత్యాన్ని పెంపొందించే హెూలీ పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని బండిపాడు గ్రామస్తులు హెూలీ పండుగ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా హెూలీ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలునాయక్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకొని స్వీట్లు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మాట్లాడుతూ.

కొత్త ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ హెూలీ పండుగ దేశమంతటా కొత్త మార్పుకు శ్రీకారం చుడుతుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, దేవి శెట్టి రంగారావు, తన్నీరు రామకృష్ణ, డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, ఆది మూలం శ్రీనివాసరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, కోన నరసింహారావు, బాణావతి తేజ, దూదేకుల జానీ, నాగేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# అంబరానంటిన హెూలీ సంబురాలు...

- జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు.
- వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రంగోలి వేడుకలు..

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా......



వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం హెూలీ పండుగ సంబురాల అంబరానంటాయి.వనపర్తి పట్టణంలో ని రాజీవ్ చౌరస్తా లో హెూలీ పండుగ వేడుకలు సంబురంగా జరుపుకు న్నారు. జర్నలిస్టు సోదరులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పట్టణంలో ని రాజీవ్ చౌరస్తా, ఛత్రపతి శివాజీ , అంబేద్కర్, పొట్టి శ్రీరాములు, వివేకానంద చౌరస్తా ల్లో వైభోవపేతంగా రంగుల పండుగ వేడుకలు జరుపుకు న్నారు. పట్టణంలో వివిధ చౌరస్తాల్లోకి నడుచుకుంటూ వెళ్లి వసంతోత్సవాలు జరిపారు. జర్నలిస్టు లు వివిధ రాజకీయ పార్టీల కు చెందిన నాయకుల,కార్యకర్తల ను కలసి సోదర భావంతో రంగులు చల్లుకున్నారు. హెూలీ పండుగ సందర్భంగా కలసిన ప్రతి ఒక్కరి రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. యేడాది ఒక్క సారి వచ్చే వసంత కేళీ ఆనందాల మద్య జరుపుకున్నారు. పట్టణ పోలీసు స్టేషన్ కు వెళ్ళి పోలీసులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు ల,జర్నలిస్టుల సత్సంబంధాలు కొనసా గాలని జర్నలిస్టు లు ఆకాంక్షించారు. పట్టణంలో కలసిన ప్రతి ఒక్కరికి రంగులు చల్లి బసంతాల వేడుకను ఎత్తిపట్టారు. ప్రతి సంవత్సరం రంగుల పండుగ ను కలిసి మెలసి జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. జిల్లా లోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, వ్యాపారు లకు, ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి ,ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, గౌరవ అధ్యక్షులు లింగం గౌడ్, పూరి సురేష్, ఉపాద్యక్షులు రవిశంకర్ గౌడ్ హుస్సేన్ రవి ప్రసాద్ సంతోష్ యాదవ్ ఆంజనేయులు యాదవ్ కోశాధికారి రామకృష్ణారెడ్డి కార్యదర్శులు సాయిరాం కడమంచి శేఖర్ సురేష్ సహాకార్యదర్శులు గంధం రవి బొల్లం ప్రవీణ్ కుమార్ ప్రచార కార్యదర్శి శ్రీనాథ్ కాగితాల గోపాల్ చిన్న బుద్ధారం రవికుమార్ అమీద్ చక్రవర్తి యాదవ్ ఖలీల్ స్వామి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు గంధంగట్టయ్య,వెంకటస్వామి ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాల్మీకి సంఘం రాష్ట్ర కన్వీనర్ మా%శీ%డ్ల దేవన నాయుడు వివిధ ప్రజాసంఘాలనాయకులుసంఘాలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు

దళిత యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగల్ల వెంకట్

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్ ప్రధాన చౌరస్తా చిన్న గేట్ సమీపంలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా దళిత యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగల్ల వెంకట్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ పండుగ అని అన్నారు. సుఖం, దుఃఖం, సంతోషం కలిపిన రంగే ఈ హెూలీ అని తెలిపారు.మన జీవితం అనేక ఒడిదుడుకులతో సాగే ఒక ప్రయాణం అని అన్నారు. ఆ ప్రయాణాన్ని కొత్త రంగులతో నింపి జీవితాన్ని రంగుల మయంలో అందమైన ప్రపంచంలో వెదజల్లేలా చూడాలని సూచించారు.మీ జీవితాన్ని అద్భుతమైన భవంతి లాగా నిర్మించుకుంటూ అందరి జీవితంలో చీకటిని తొలగించి, వెలుగును ప్రసరింప చేసుకోవాలని పేర్కొన్నారు. అందమైన, ఆహ్లాదకరమైన,కష్టనష్టాలు లేని ప్రపంచంలో సుఖమయ జీవితానికి బాటలు వేయాలని అన్నారు.హెూలీ పండుగలోని రంగుల లాగా నిర్మలంగా, నిష్కల్మషంగా,ఈర్ష్య, ద్వేషం,అసూయ,పగ,ప్రతికారాలు లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఈ రంగుల రంగోలి హెూలీ పండుగను అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండుమల్ల చందు, చంద్రలింగం, నాగని వెంకట్ రాములు,వెంకటయ్య,సంఘం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, విష్ణు, ఘంటసాల పెంటయ్య, డప్పు శ్రీను,బైండ్ల ఎల్లయ్య,జానీ,బాలకృష్ణ,భాను,రమేష్, రాహుల్,మురళి,చందు,గణేష్,సంఘం సభ్యులు, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో నూతనోత్తేజం వెల్లివిరియాలి ‘







హెూలీ సంబురాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి

రంగుల మయంగా మారిన వార్డులు, కాలనీలు, గ్రామాలు

కాలనీల్లో, చిన్నారులు, యువకుల కేరింతల మోత

శంషాబాద్మున్సిపాలిటీ మండల,ఘనంగా హెూలీ సంబురాలు

**రాజేంద్ర నగర్ , మార్చ 25 ( ప్రజా గొంతుక ) :**



ఆనందోత్సాహాల నడుమ హెరీలీ సంబరాలు చిన్నారులు, యువకులు, పెద్దలు ఘనంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెరీలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు.రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోశంషాబాద్ మునిసిపల్ వివిధ గ్రామాల్లో, వార్డులలో, కాలనీలలో హెరీలీ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారుల కేరింతలు.... యువకుల బ్యాండ్ మేళ నృత్యాలు... ఒకరిపై మరొకరు ప్రేమతో రంగులు చల్లుకోవడంతో హెరీలీ పండుగకు రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో ఒక ప్రత్యేక కళ వచ్చింది. ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కాముని దహనం నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ గ్రామాల్లోమున్సిపాలిటీ, శంషాబాద్ మండలం చిన్నారులు, యువకులు ఒకరిపై మరొకడు రంగులు చల్లుకుంటూ, కోడిగుడ్లు కొట్టి హెరీలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ హెరీలీ వేడుకల్లో పాల్గొని ఆనందంగా హెరీలీ పండుగ నిర్వహించారు. అనంతరం ఇంట్లో చేసిన తీపి వంటకాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు. గ్రామాల్లో ఒక అపురూపమైన స్పందన చిన్నారులు, యువకులు సృష్టించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ, మున్సిపాలిటీ, మండలం లో గ్రామాలు హెరీలీ సంబురాల నడుమ ఆనందోత్సవాలతో, చిన్నారుల కేరింతల నడుమ రంగుల మయంగా మారాయి. ముఖ్యంగా హెూలీ పండుగను పురస్కరించుకుని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు లో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొల్లం సుష్మా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రకృతి ప్రసాదించిన అన్ని రంగులతో ఆనందదాయకమైన జీవితాన్ని గడపాలని, ప్రజల జీవితాల్లో ఆనందోత్సవాలు, నూతన ఉత్తేజం వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆమె ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హెరీలీ సంబురాల్లో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మనోహర్ గౌడ్, సునీల్ గౌడ్, సాయి, సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# పెళ్ళికొడుకు అయిన పర్ణశాల రామయ్య

## వైభవోపేతంగా డోలోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

సోమవారం హెూలీ, ఫాల్గొణ పౌర్ణమి సందర్భంగా పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి డోలోత్సవం, వసంతోత్సవ కార్యక్రమాలు నిర్వహించి, ఏప్రిల్ 17న జరగబోయే సీతారాముల కళ్యాణ వేడుకల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, లక్ష్మీపూజ వేదమంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా నిర్వహించారు. ముత్తైదువుల చేత పసుపు కొట్టించి, పెళ్లి పనులు ప్రారంభించి, తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవమూర్తులకు వసంతోత్సవం సంప్రోక్షణ చేసి, స్వామివారిని పెళ్ళికొడుకుని చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్కుమార్ ఆచార్యులు, అమరవాది వెంకట్రామన్, భార్గవాచార్యులు, ఆలయ అధికారులు సూపర్నెంట్ కిషోర్, ఉత్సవాల నిర్వహణ ఇన్చార్జి అనిల్, ఆలయ ఇన్చార్జి ప్రసాద్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఘనంగా హెూలీ సంబరాలు







:-కొల్లాపూర్ పట్టణంలో మిన్నంటిన హెూలీ సంబరాలు.

:-హెూలీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి.

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్/మార్చి 25:-

కొల్లాపూర్ పట్టణం లో పట్టణ ప్రజలు ఘనం గా హెూలీ సంబరాలు జరుపుకున్నారు.హెూలీ పండుగ వేడుకల్లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కొల్లాపూర్ ప్రజల కు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావు,తో ద్విచక్ర వాహనాదారులతో ప్రయాణికులతో కలిసి ఒకరికొకరు రంగులు పూసుకుని ఆహ్లాదకరమైన వాతావరణం లో స్నేహపూర్వక భావం తో హెూలీ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్ లు,మండల ఇతర ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పేట భాస్కర్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డ్ పొందిన సామాజిక ఉద్యమనేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ను జగిత్యాల ప్రజాసంఘాల జేఏసీ నాయకులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని జేఏసీ కార్యాలయంలో భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయసింగ్ రాథోడ్,ప్రజాసంఘాల జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేట భాస్కర్ విద్యార్థి దశ నుండే బడుగు బలహీవర్గాల పక్షాన నిలబడడం అది ఇప్పటివరకు కొనసాగించడం భాస్కర్ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడుతూ డాక్టరేట్ అవార్డ్ రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, నాయకులు చెన్న విశ్వనాథం, పడాల జలంధర్రెడ్డి,పిట్టల నారాయణ, ఎస్ రాజయ్య,చిర్ర చందు,శనిగారపు రాజేస్,జాగర్ల రాజయ్య,కల్లేడ రాజరెడ్డి, చిట్యాల అన్వేష్,సునీల్ ,గంగారాంలతో పలువురు నాయకులు



పాల్గొన్నారు.

## పోపా ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పట్టణ పోపా ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను నిర్వహించారు. ఈ హెూలీ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .న్యాచురల్ కలర్ లతో హెూలీ వేడుకలను నిర్వహించుకున్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ హెూలీ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తో పాటు పోప నాయకులు అందె శివప్రసాద్ నరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం ఆడెపు మధు పద్మశాలి సంక్షేమ సంఘం నేతలు రుద్ర శ్రీనివాస్ జక్కుల ప్రసాద్ ముల్క ప్రసాద్ దండవేని వెంకట్ చిలువేరి విజయ్ ఎంబెరి సత్యనారాయణ వాసం అజయ్ మార్గం ప్రతాప్ రెడ్డి పసుల కృష్ణప్రసాద్ తెడ్డు విజయ్ పలువురు పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హెూలీ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మార్చి 25:-

చిన్నంబావి మండలం లోని గడ్డ బస్వాపూర్ గ్రామం లో ఘనం గా హెూలీ సంబరాల లో మునిగి తేలిన యువకులు మహిళలు చిన్నారులు చిన్న పెద్ద కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి ఆట పాట లతో ఆనందోత్సాహాల తో హెూలీ పండుగ రంగు రంగుల తో జరుపుకున్నారు.చిన్నారులు గ్రామం లోని రోడ్ల వెంట అల్లరి చేస్తూ రోడ్ల పై కనిపించిన వారికి రంగులు చల్లుతూ,తిరుగుతూ గ్రామం లో చిన్నారులు సందడి చేశారు

## ములుగు ఎస్పి కార్యాలయంలో హెూలీ వేడుకలు.

పోలీసు అధికారులకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన, ములుగు జిల్లా మీడియా ప్రతినిధులు.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మార్చి 25 : ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ స్థానిక సిబ్బందితో కలిసి డ్యాన్స్ అదరగొట్టారు. ఓ పాటకు స్టెప్పులేస్తూ అందరిని అలరించారు. ఎస్పీతో పాటు స్థానిక సిఐలు ,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది డాన్సులు చేస్తూ సందడి చేశారు. జిల్లా ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో హెూలీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో ములుగు జిల్లా మీడియా ప్రతినిధులు హెూలీ సంబరాలలో పాల్గొని పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ములుగు జిల్లాలో హెూలీ పండుగ పూట విషాదం.







ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 25 : ములుగు జిల్లా కేంద్రంలో హెూలీ పండుగ పూట తీవ్ర విషాదం నెలకొంది. వెంకటాపురం మండలం, లక్ష్మీపురం వద్ద రామప్ప కు వెళ్లే దారిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొనడంతో ఇద్దరికీ యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు తిమ్మాపూర్ కు చెందిన ఉమ్మడి ఉమేష్ (22), లక్ష్మీదేవిపేటకు చెందిన ఎంబడి శృశాంత్( 22)గా స్థానికులు గుర్తించారు.

## మరికల్ గ్రామం లో హెూలీ సంబరాలు



ప్రజాగొంతుక,చౌడాపూర్: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మరికల్ గ్రామం లో హెూలీ పండుగ సందర్భంగా గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు, చిన్నారులు హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ పండుగ అని అన్నారు. సుఖం,దుఃఖం,సంతోషం కలిపిన రంగే ఈ హెూలీ అని తెలిపారు.మన జీవితం అనేక ఒడిదుడుకులతో సాగే ఒక ప్రయాణం అని అన్నారు.ఆ ప్రయాణాన్ని కొత్త రంగులతో నింపి జీవితాన్ని రంగుల మయంలో అందమైన ప్రపంచంలో వెదజల్లేలా చూడాలని సూచించారు.మీ జీవితాన్ని అద్భుతమైన భవంతి లాగా నిర్మించుకుంటూ అందరి జీవితంలో చీకటిని తొలగించి, వెలుగును ప్రసరింప చేసుకోవాలని పేర్కొన్నారు.అందమైన, ఆహ్లాదకరమైన,కష్టనష్టాలు లేని ప్రపంచంలో సుఖమయ జీవితానికి బాటలు వేయాలని అన్నారు.హెూలీ పండుగలోని రంగుల లాగా నిర్మలంగా, నిష్కల్మషంగా,ఈర్ష్య, ద్వేషం,అసూయ,పగ,ప్రతికారాలు లేకుండా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఈ రంగుల రంగోలి హెూలీ పండుగను అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు,చిన్నారులు పాల్గొన్నారు.

## రామ భక్తులకు నారసింహుని ఆతిధ్యం



గోటి తళంబ్రాలతో భద్రాద్రికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ ......

2000 మందికి అన్నదానం చేసిన నృసింహా సేవా వాహిని..

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :

ప్రతి నిత్యం ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో తరిస్తున్న నృసింహా సేవా వాహిని సంస్థ నేడు భద్రాద్రి రామయ్య కు గోటి తలంబ్రాలు తీసుకువచ్చిన భక్తులకు ఆతిథ్యం అందజేసి భక్తజన వాహిని లో సేవా దృక్పథాన్ని నెలకొల్పింది. ప్రతి సంవత్సరం హెూలీ పార్వదినాన ప్రతి గడప నుంచి రామయ్య కళ్యాణం కొరకు ఈ తలంబ్రాలను రామ నామం చెపుతూ గోటితో వలిచి తేవడం ఆనవాయితీ, ఈ సంవత్సరం అనేక మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలోనే రామయ్య సేవలో మనవంతు సేవలు అందించాలనే సంకల్పంతో నృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో నడిచి వచ్చే భక్తులకొరకు అనేక ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చడమే కాకుండా, సుమారు రెండువేల మందికి అన్నప్రసాదాన్ని అందించి భక్తుల పాలిట పెన్నిధిగా నిలిచింది శ్రీనృసింహా సేవా వాహిని సంస్థ. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రాముడు నడయాడిన ఈ పుణ్య భూమిలో రామ కార్యం కొరకు వచ్చే భక్తులకు మా వంతు సేవలందించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి హెూలీ పర్వదినాన గోటి తలంబ్రాలు తీసుకువచ్చే భక్తులకు మజ్జిగ మంచినీరు, పానకం, అన్న ప్రసాదం అందిస్తూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ గరుడ.. ఇంకా చాలా ఛేదించాలి!

విశాఖ తీరంలో ఆపరేషన్ గరుడ ఒళ్ళు గగు ర్పొడిచే ఒక వైపరీత్య వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. మిల్లి గ్రాములు..గ్రాములు పోయి కిలోలు అందునా ఏకంగా పాతిక వేల కిలోలు! జేబుల్లో చిన్నచిన్న సంచుల్లో, గోతాల్లో రవాణా చేసే స్థితి నుంచి ఏకంగా ఒ క భారీ కంటైనర్‌లో విదేశాల నుంచి దిగిన కొకైన్ పట్టుబడింది.



అందులో ఒక్కొక్కటి 25 కేజీల చొప్పున వెయ్యి బ్యాగులు ఉన్నాయి. అయితే అది అలా పట్టుబడకుండా నిగూఢంగా అక్రమ మార్గాల ద్వారా జనాన్ని చేరి ఉంటే%శా% కొన్ని దశాబ్దాల పాటు భావితరాల భవిష్యత్తు అంధకార బంధురమై ఉండేది. ఈ విషయంలో సీబీఐని మెచ్చుకోకుండా ఉండలేము. మాదకద్రవ్యాల సమస్య ఎంత తీవ్రస్థాయిలో ఉన్నదో, అది ఎంతటి పెనుభూతమై సమాజంలో వ్యాపించి ఉన్నదో కళ్లకు కట్టినట్టుగా చూపించిన ఘటన ఇది. కొకైన్ కంటైనర్ కాకినాడ జిల్లా యు.కొత్త పల్లిలో ఉన్న ఒక ఆక్వా ఎక్స్‌పోర్టు కంపెనీ చిరునామాకు వచ్చింది. అది ఎవరిదో కూపీలాగే పనిలో సీబీఐ అధికారులు ఉన్నారు. వారు చేయాల్సిన పనులను వారు చేస్తారు. దర్యాప్తులు, కేసులు, అరెస్టులు వగైరా జరుగుతాయి. కానీ అసలైన నేరస్తులు పట్టుబడతారా, వీటి దిగుమ తులను పూర్తిగా ఆపుతారా, అంత సరుకు ఇక్కడ ఎన్ని రకాలుగా ఎన్నివిధాలుగా వినియోగదారులకు చేరుతున్నదో పోలీసులు తెలుసుకోగలు గుతారా%శా%ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే.

ఎందుకంటే మాద క ద్రవ్యాల విషయంలో వినియోగించేవారి పేర్లు వెల్లడి అయినట్టుగా వీటిని మార్కెట్ చేస్తున్నవారి పేర్లు వెల్లడి కాకపోవటం మనం గమనిస్తున్నాం.ఎన్నికల వేళ సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు పట్టుబడటమే చూస్తుంటాం. కానీ ఇది అనుకో కుండా ఎదురైన అవాంఛనీయ ఘటన. ఇంతస్థాయిలో మాదక ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉన్నదా%శా% అన్న అంశమే పోలీసులనే కాదు, సమాజం లోని అన్ని వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది. అటు అంతర్జాతీయ నేర సామ్రాజ్యం తెలుగునేలపైన ఇంతగా విస్తరించడం, ఇటు అంతస్థాయిలో నార్కోటెక్స్ మాద క ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉండటం%శా% ఈ రెండూ అత్యంత అవాంఛనీయమైన, ఆందోళనని కలిగించే అంశాలే. డ్రగ్ డిటెక్టివ్ కిట్‌తో పరిశీలించి నప్పుడు అదంతా కొకైన్ అని తేలింది. అయితే దీనిని దిగుమతి చేసుకున్నసంస్థ తాలూకూ ప్రతినిధి ఈ అంశం గురించి మాట్లాడుతూ%శా% తాము ఈ 'ఐటమ్' ని దిగుమతి చేసు కోవటం మొదటిసారని, ఇందులో ఉండే సమ్మేళనాలు తమకు తెలియదని చెప్పాడు.

తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల వాడకం, అది అందుబాటులోకి వస్తున్న మార్గాలపై తరచుగా వార్తలు వస్తున్నాయి. గంజాయిని వక్కపొడి ప్యాకెట్ల సైజులో నింపి కిరాణా దుకాణాల్లో, పాన్ డబ్బా దుకాణాల్లో గుట్టుగా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. అంత దగ్గరగా ఇళ్లకు, కాలేజీలకు చేరువగా మాదకద్రవ్యాలు వచ్చే శాయి. కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు వీటిని కొనుగోలు చేసి వాడుతున్నారని తెలిసినప్పుడు ఆశ్చర్యపో యాము. తాజాగా ఇప్పుడు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు కూడా గంజాయి వాడకానికి అలవాటు పడినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. తెటలంగాణా లోని జగిత్యా లలో ఒక విద్యార్థిని వింత ప్రవర్తనకు షాక్ తిన్న పోలీసులు దర్యాప్తు జరపగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఒడిషా సరిహద్దు లలో, విశాఖ మన్యంలోనూ గంజాయి మొక్కల పెంపకం అడ్డూ అదుపు లేకుండా సాగుతోందన్న వార్తలు రోజూ వస్తు న్నాయి. విశాఖ, వరంగల్ మీదుగా గంజాయి రవా ణా నిరంతరం సాగుతోంది. గంజాయి ప్యాకెట్లను, బంగీలను పోలీసులు పట్టుకుంటున్నారు. విదేశాల్లో ఉపయోగించే మాదక ద్రవ్యాలు ఖరీదైనవి. వాటిని కొనలేని వారు గంజాయికి బానిసలవుతున్నారు. గంజా యి మొక్కల పెంపకం, రవాణా అంతా వ్యవస్థీకృతంగా సాగుతోంది. ఇందులో పోలీసులు, అధికార యంత్రాం గం, రాజకీయ నాయ కుల పాత్ర ఉన్నట్టు తరచూ ఆరోప ణలు వసు్తన్నాయి. మాదక ద్రవ్యాలను వినియో గించే వారు సెటలబ్రిటీలు అయినప్పుడు మాత్రమే వీటి తాలూ కూ హడావుడి, ప్రజల్లో కుతూహలం కనబడుతు న్నాయి. అయితే ఇప్పుడు పట్టుబడిన డ్రగ్ పరిమా ణాన్ని చూస్తే%శా% ప్రతి ఇల్లు ఆందోళన చెందాల్సిన సంద ర్భం. అలాగే ప్రతి తల్లిదండ్రులు ఈ మహమ్మారి ఎక్కడి వరకు వచ్చేసిందోననే భయాన్ని, సందిగ్ధాన్ని తీర్చు కు ని, తమ పిల్లలు సురక్షితంగానే ఉన్నారని తెల్సుకుని ఊపిరి పీల్చుకోవాల్సిన పరిస్థితి. పోలీసులు మాత్రమే సీరియస్ గా తీసుకుని వారి విధులను నిర్వర్తించినంత మాత్రాన ఈ ఉపద్రవం తొలగుతుందని చెప్పలేము

# రచయిత ఆస్తిగా సాహిత్యం

పదేళ్ళ క్రితం మరణించిన స్పానిష్ రచయిత గాబ్రియెల్ గార్సియా మార్క్వెజ్ ఆఖరు నవలను ఆయన అభీష్టానికి భిన్నంగా ఇటీవల ప్రచురించడాన్ని గురించి 'ద టెలిగ్రాఫ్ ఇండియా'లో మార్చ్ 10న 'ఆగస్ట్ టోన్స్' పేరిట ఒక సంపాదకీయం...

రచయిత ఆస్తిగా సాహిత్యం

పదేళ్ళ క్రితం మరణించిన స్పానిష్ రచయిత గాబ్రియెల్ గార్సియా మార్క్వెజ్ ఆఖరు నవలను ఆయన అభీష్టానికి భిన్నంగా ఇటీవల ప్రచురించడాన్ని గురించి 'ద టెలిగ్రాఫ్ ఇండియా'లో మార్చ్ 10న 'ఆగస్ట్ టోన్స్' పేరిట ఒక సంపాదకీయం వచ్చింది. ఇది స్థూలంగా రచనల గురించి, వాటి ప్రచురణల గురించి, వాటి ప్రచురణకు సంబంధించిన నైతికత, చట్టబద్ధతల గురించి కొన్ని మౌలికమైన ప్రశ్నలను రేకెత్తించింది. ఏ 'రచన'నైనా ఒక స్థల కాలాల్లో రాతలో పెట్టబడిన ఆలోచనల సమాహారంగా మనం అంగీకరిస్తే అట్టి రచనల హక్కుల గురించి మాట్లాడుకోవచ్చు. అలా రాయబడిన రచనలు రచయితల ఆస్తిగా పరిణమించాయని తెలుస్తుంది. ఆ విధంగా వారికి కలిగిన ఆస్తి హక్కులు వారు చనిపోయిన తరువాత వారి వారసులకు సంక్రమించడమూ చూస్తున్నాం. చరిత్రలో ప్రచురణకర్తలు బయలుదేరిన తరువాత ఈ హక్కులు మరింత స్థిరత్వాన్ని పొందాయి. మళ్లీ ప్రచురించే హక్కు ఐన కాపీరైట్‌ను రచయిత తన దగ్గరే ఉంచుకోవడమో లేక ప్రచురణకర్తలే కొనుక్కోవడమో జరుగుతూ ఉంది.

రాయడం ద్వారా లేక ప్రచురింపబడడం ద్వారా వచ్చిన ఈ హక్కులు మౌఖిక సాహిత్యానికి లేకపోవడం గమనించాలి. మౌఖిక సాహిత్యం తరతరాలుగా ఒకరి నుండి మరొకరికి, ఒక తరం నుండి మరో తరానికి నోటి ద్వారా అందివ్వబడుతుంది. ఇలా తరతరాలుగా వస్తున్న సాహిత్యానికి కర్తలెవరో చెప్పలేం. ఒకరి నుండి మరొకరికి, మరో తరానికి అందించబడే క్రమంలో కొన్ని మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉన్నందువల్ల కూడా ఇలాంటి సాహిత్యానికి ఒకే కర్తను నిర్ధారించడం కూడా కష్టం. కాలానుగుణంగా మారగలిగే ఈ లక్షణమే మౌఖిక సాహిత్యాన్ని సజీవంగా ఉంచుతుంది. కానీ లిఖిత సాహిత్యానికి అబ్బిన హక్కులు నోటి ద్వారా అందుతున్న ఈ సాహిత్యానికి లేకపోవడం శోచనీయమే. ఇందుకు భిన్నంగా లిఖిత సాహిత్యం ఒక రచయిత పేరుతో ప్రచురింపబడి, తర్వాత ఇక మార్పులు చేర్పులకు వీలులేని స్థిరత్వాన్ని పొందుతుంది.

ఈ నేపథ్యం నుండి చూస్తే ఒక రచయిత తాను చనిపోయిన తరువాత తన రచనలను ప్రచురించవద్దని కానీ, వాటిని ధ్వంసం చేయమని కానీ తన వారసులను ఆదేశించినప్పుడు వారికి అందుకు భిన్నంగా వ్యవహరించే నైతిక హక్కు ఉంటుందా? ఇటీవల మరణించిన ఒడియా రచయిత జయంతా మహాపాత్రా మరణానంతరం ప్రచురించని తన రచనలనన్నింటినీ కాల్చివేయమని వీలునామాలో రాయడం గమనించవచ్చు.

ఈ సందర్భంలో రచయితలు ఆచరించే మరికొన్ని పద్ధతులు రేకెత్తించే మరికొన్ని ప్రశ్నలను మీముందు పెడతాను. కొంతమంది తాము రాసుకున్న రచనలను ప్రచురింపబడిన తరువాత కూడా మార్పులు చేర్పులతో మళ్ళీ ప్రచురిస్తుంటారు. ఒక సారి తన రచన ఒక తీరుగా ప్రచురింపబడి కాపీరైట్ వచ్చిన తరువాత అదే రచనను మార్పులతో ప్రచురించే హక్కు రచయితలకుంటుందా? కొంతమంది వేరే రచయితల ప్రచురింపబడిన రచనలలో కొన్ని పాత్రలను తీసుకుని వాటిని తమకు అనుకూలమైన రీతిలో మలుచుకుని, మార్చుకుని తమ పేరుతోనో, పూర్వ రచయిత ప్రభావాన్ని బహిరంగంగా కృతజ్ఞతా భావంతో చెప్పుకుంటూనో ప్రచురిస్తారు. రచన తాలూకు కాపీరైట్ ఇలాంటి పద్ధతి ఒప్పుకుంటుందా?



కేశవరెడ్డి హెమ్మింగ్వేను అనుసరించిన తీరు లేవనెత్తిన ప్రశ్నలు తెలుగు పాఠకులకు సుపరిచితమే. ఇక రీరైటింగ్ పేరుతో ప్రసిద్ధ రచనలను కాలానుగుణంగా తిరగ రాసే పద్ధతి ఒక ప్రధాన ప్రక్రియగా పలు భాషల్లో జరగడం మనం చూస్తూనే ఉన్నాం. ఐతే ఇవన్నీ కాపీరైట్ చట్టాన్ని అతిక్రమిస్తున్నట్టేనా?

ఇక అనువాదాల విషయానికొద్దాం. గొప్ప సాహిత్యంగా పరిగణించబడ్డ రచనలన్నీ ప్రపంచమంతటా అనువాదాల రూపంలో వివిధ భాషల్లోకి అనువదింపబడడం జరుగుతూనే ఉంది. అందులో భాగంగా ఆయా ప్రాంతాల మతాల, రాజకీయ, సాంఘిక పరిస్థితుల ప్రభావంవల్ల, అక్కడక్కడా అనువాదకులు తీసుకొన్న వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని ప్రతిబింబిస్తూ తమదైన రీతిలో వ్యక్తపరచిన రచనలు, తెలుగులో మహాభారతం లాంటి ఉదాహరణలు, అన్ని దేశాల్లో ఉన్నాయి. కాపీరైట్ చట్టం వచ్చిన తర్వాత మూల రచయితల నుండి అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితివల్ల ఈ వెసులుబాటు కొంతవరకూ అనువాదకులు కోల్పోయారనే చెప్పాలి.

రచనలు, అవి స్వతంత్ర రచనలైనా, అనువాదాలైనా అవి చేసే వారి మేధోసంబంధమైన శక్తిని, ప్రతిభను వ్యక్తపరచేవిగా, ప్రత్యేక సాంఘిక, రాజకీయ, మరెన్నో ఇతర పరిస్థితులకులోనై ఉద్భవిస్తాయి. కాలప్రవాహంలో ఒక రచన ముందుగానూ, మరొకటి తరువాతా రావొచ్చు. అలాంటప్పుడు తదుపరిగా వెలువడే సాహిత్యాన్ని ముందు వెనుకల నెపంతో, ఆస్తి హక్కుల పరిరక్షణ పేరు విలువలేనిదిగా పరిగణించడం సబబేనా? సాహిత్యాన్ని అమ్మే, కొనే వస్తువుగా పరిగణించడం పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పరిణామ పర్యవసానంగా భావించవచ్చా? ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఓపెన్ ఆక్సెస్ వెబ్‌సైట్‌లలో తమ ఆలోచనల్ని పంచుకోవడం అనే పద్ధతి ఈ పరిస్థితులను అధిగమించడానికి సహకరిస్తుందా?